Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 33] AMARAVATI, FRIDAY, 26th NOVEMBER 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 26th November, 2021.

## L. A. BILL No. 33 of 2021.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH FISCAL RESPONSIBILITY AND BUDGET MANAGEMENT ACT, 2005.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-second Year of the Republic of India as follows:-

Short title and commencement

**1.** (1) This Act may be called the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Act, 2021.

(2) It shall come into force on such date as the State Government may by notification, appoint.

Amendment of section 9.

Act 34 of 2005.

**2.** In the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005, in sub-section (2) of section 9,-

(i) after clause (a),the following new clause (aa) shall be inserted, namely,-

" (aa) Provided that for the financial years from 2021-22 to 2025-26, the Revenue Deficit shall be contained within the limits prescribed below

| Year | % of GSDP |
|---|---|
| 2021-22 | 3.6 |
| 2022-23 | 3.3 |
| 2023-24 | 3.0 |
| 2024-25 | 2.7 |
| 2025-26 | 2.4 |

(ii) after clause (b),the following new clause (bb) shail be inserted, namely,-

" (bb) Provided further that for the financial years from 2021-22 to 2025-26, the **Fiscal Deficit** shall be contained within the limits prescribe below. These limits are including the additional borrowing of 0.5% of GSDP allowed for performance in power sector vide Govt of India letter F.No.40(2) PF-S/2020-21 dated 09.06.2021.

| Year | % of GSDP |
|---|---|
| 2021-22 | 5.0 |
| 2022-23 | 4.5 |
| 2023-24 | 4.0 |
| 2024-25 | 4.0 |
| 2025-26 | 3.5 |

(iii) after clause (ccc),the following new clause (cccc) shall be inserted, namely,-

"(cccc) ensure that for the financial years from 2021-22 to 2025-26, the **outstanding total liabilities** excluding Government Guarantees shall be contained within the limits prescribed below:

| Year | % of GSDP |
|---|---|
| 2021-22 | 35.6 |
| 2022-23 | 36.3 |
| 2023-24 | 36.1 |
| 2024-25 | 35.8 |
| 2025-26 | 35.5 |

(iv) In clause (d), for the expression "90 per cent" the expression "180 per cent" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The bifurcation of the State of Andhra Pradesh has caused structural changes in the State's economy and this has led to the Successor State of Andhra Pradesh inheriting huge Revenue Deficit compared to the erstwhile State which was revenue surplus.

During the bifurcation, assets were divided between the Andhra Pradesh and Telangana on location basis, whereas liabilities were apportioned on population basis. Considering that virtually all the major assets are located in and around Hyderabad city, which has since become an integral part of Telangana State, notwithstanding it being the common Capital, Andhra Pradesh has forfeited major economic assets, lost several institutions, lost revenue, lost substantial strength in service sector, lost industries, and inherited massive amount of liabilities without having the wherewithal to service them. Thus, the damage inflicted by the bifurcation of the State of Andhra Pradesh had disastrous impact on economic and financial parameters of the State.

Subsequently, the outbreak of Covid - 19, which originated from Wuhan, China has spread rapidly across the world and has pushed the State's economy in doldrums. The unprecedented measures adopted to contain its spread, including lock down, had serious impact on the resources of the State Government, causing a substantial reduction in realization of State Own Revenues, while the expenditure on health care/ preventive measures was inevitably stepped up in Financial year 2020 -21 / 2021 - 22.

With reference to the award of XVFC from 2021 - 26, it may be noted that the share of Andhra Pradesh is horizontal devolution of central transfers has considerably reduced. These added constrains only compounded the fiscal stress arising from the State bifurcation.

Post-reorganization, the Successor State of Andhra Pradesh was left with regions of low economic capacity. The backward North Coastal districts, the Rayalaseema region & Prakasam district, together cover 67.7 % of the geographical area and 56.5% of the State's population. The disadvantages arising from the uneven division of resources is likely to circumscribe the long run growth prospects of Andhra Pradesh.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005 (Act No.34 of 2005) suitably.

The bill seeks to give effect to the above decision.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance and Planning,
Legislative Affairs

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State may be submitted to the governor for his assent under article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance and Planning,
Legislative Affairs

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, నవంబరు 26వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 33వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ చట్టము, 2005లోని 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో,- 9వ పరిచ్ఛేదమునకు సవరణ. 2005లోని 34వ చట్టము.

(i) ఖండము (ఎ) తరువాత ఈ క్రింది క్రొత్త ఖండము (ఎఎ)ను చొప్పించవలెను, అదేదనగా,-

"(ఎఎ) అయితే, 2021-22 నుండి 2025-26 వరకు గల ఆర్థిక సంవత్సరములకు రెవెన్యూ లోటు క్రింద విహితపరచబడిన పరిమితుల లోపల ఉండవలెను.

| సంవత్సరము | జిఎస్‌డిపిలో శాతము |
|---|---|
| 2021-22 | 3.6 |
| 2022-23 | 3.3 |
| 2023-24 | 3.0 |
| 2024-25 | 2.7 |
| 2025-26 | 2.4 |

(ii) ఖండము (బి) తరువాత, ఈ క్రింది క్రొత్త ఖండము (బిబి)ను చొప్పించవలెను, అదేదనగా,-

"(బిబి) అయితే, ఇంకనూ 2021-22 నుండి 2025-26 వరకు గల ఆర్థిక సంవత్సరములకు ఆర్థిక లోటు క్రింద విహితపరచిన పరిమితుల లోపల ఉండవలెను. విద్యుత్‌రంగంలో పనితీరుకుగాను భారతప్రభుత్వము 09-06-2021వ తేదీగల లేఖ ఎఫ్.నెం. 40(2) పి.ఎఫ్-ఎస్/2020-21 ద్వారా జిఎస్‌డిపిలో అనుమతించిన 0.5%లో ఈ పరిమితుల అదనపు రుణం చేరి వుంది.

| సంవత్సరము | జిఎస్‌డిపిలో శాతము |
|---|---|
| 2021-22 | 5.0 |
| 2022-23 | 4.5 |
| 2023-24 | 4.0 |
| 2024-25 | 4.0 |
| 2025-26 | 3.5 |

(iii) ఖండము (సిసిసి) తరువాత, ఈ క్రింది క్రొత్త ఖండము (సిసిసిసి)ని చొప్పించవలెను, అదేదనగా,-

"(సిసిసిసి) 2021-22 నుండి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు ప్రభుత్వ పూచీలను మినహాయించి, మిగిలిన మొత్తం అప్పులు క్రింద విహితపరచబడిన పరిమితుల లోపల ఉండే విధంగా కట్టుదిట్టం చేయవలెను:

| సంవత్సరము | జిఎస్‌డిపిలో శాతము |
|---|---|
| 2021-22 | 35.6 |
| 2022-23 | 36.3 |
| 2023-24 | 36.1 |
| 2024-25 | 35.8 |
| 2025-26 | 35.5 |

(iv) ఖండము (డి)లో, "90 శాతం" అను పదబంధమునకు బదులుగా "180 శాతం" అను పదబంధమును ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రెండుగా విభజించడం వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు జరిగాయి మరియు ఇది మిగులు రాబడి ఉండిన ఇదివరకటి రాష్ట్రంతో పోల్చినపుడు, తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీగా ఆదాయ రాబడిలో లోటుకు దారితీసింది.

విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య ఉనికి ప్రాతిపదికగా ఆస్తులను విభజించడం జరిగింది, కాగా అప్పులను జనాభా ప్రాతిపదికగా పంపకం చేయడం జరిగింది. ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ, తెలంగాణా రాష్ట్రంలో సంఘటిత భాగంగా ఉన్నట్టి హైదరాబాదు నగరంలో మరియు చుట్టుప్రక్కల అన్ని ప్రధాన ఆస్తులు వాస్తవంగా నెలకొని ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఆర్థిక ఆస్తులను కోల్పోయింది, అనేక సంస్థలను కోల్పోయింది, ఆదాయాన్ని కోల్పోయింది. సేవారంగంలో గణనీయమైన శక్తిని కోల్పోయింది, పరిశ్రమలను కోల్పోయింది మరియు వాటికి సేవలనందించడానికి అవసరమైన డబ్బు లేకుండా భారీగా అప్పుల మొత్తాన్ని వారసత్వంగా పొందింది. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ద్వారా కలిగిన నష్టం, రాష్ట్ర ఆర్థిక మరియు విత్తీయ ప్రమాణాలపై విపత్కరమైన ప్రభావాన్ని చూపింది.

దరిమిలా, ఊహాన్, చైనా నుంచి ఉత్పన్నమయిన కోవిడ్-19 విస్ఫోటనం సత్వరం ప్రపంచమంతటా వ్యాపించింది మరియు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక నిరాశ స్థితిలోనికి నెట్టివేసింది. లాక్‌డౌన్‌తో సహా దాని వ్యాప్తిని కట్టడి చేయడానికి తీసుకున్న అపూర్వమైన చర్యలు, రాష్ట్ర ప్రభుత్వ వనరులపై తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. ఆరోగ్య సంరక్షణ/నివారణ చర్యలపై వ్యయం 2020-21/2021-22 ఆర్థిక సంవత్సరాలలో అనివార్యంగా పెరిగింది.

2021-26 నుండి XVవ ఆర్థిక సంఘం కేటాయింపులకు సంబంధించి, కేంద్రం చేసే బదలాయింపులలో ఆంధ్రప్రదేశ్ వాటా గణనీయంగా తగ్గింపబడి కేటాయింపులు పడిపోయినట్లు గమనించనగును. రాష్ట్ర విభజన వలన ఉత్పన్నమయిన ఆర్థికలోటు కలగలిపి, వీటి వలన అడ్డంకులు మాత్రమే తోడయినాయి.

విభజన అనంతరము, తదుపరి ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో, వెనుకబడిన ఉత్తర కోస్తా జిల్లాలు, రాయలసీమ ప్రాంతం మరియు ప్రకాశం జిల్లా, మొత్తం కలిపి భౌగోళికంగా 67.7 శాతం విస్తీర్ణంలో విస్తరింపబడి, రాష్ట్రం యొక్క జనాభాలో 56.5 శాతం ఉండి ఆర్థిక సామర్థ్యం తక్కువుగా ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. వనరుల అసంబద్ధ విభజన నుండి ఉత్పత్నమయిన ప్రతికూలతలు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ యొక్క దీర్ఘకాల అభివృద్ధిని ఆటంకపరచును.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ చట్టము, 2005 (2005లోని 34వ చట్టము)ను తగిన విధముగా సవరణ చేయాలని నిర్ణయించడం జరిగింది.

ఈ బిల్లు, పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఉద్దేశిస్తుంది.

**బుగ్గన రాజేంద్రనాథ్**

ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.